క్లుప్తంగా

అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఆర్డీఓ అప్పారావు

చీపురుపల్లి: రెవెన్యూ డివిజన్ పరిధిలోని గరివిడి, రాజాం ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ ఆయా పోస్టులకు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఎం.అప్పారావు బుధ వారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించారు. ఐసీడీఎస్ పీడీ శాంతకుమారి, గరివిడి ప్రాజెక్ట్ పీఓ ఆరుద్ర, కర్లాం పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ సందర్శన



కేజీబీవీలో స్టాకును పరిశీలిస్తున్న ఎంఈఓ బాలభాస్కరరావు

వేపాడ: స్థానిక కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయాలన్ని ఎంఈఓ బాలభాస్కరరావు బుధ వారం సందర్శించారు. విద్యార్థినుల హాజరు, మధ్యాహ్న భోజనాలను, స్టాక్‌ను పరిశీలించారు. జగనన్న విద్యా కానుక కిట్లు అందాయా లేదా అని విద్యార్థినులను ఆరా తీశారు. ఉపాధ్యాయినులతో మాట్లాడుతూ విద్యార్థినులకు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ కిరణ్మయి, సీఆర్పీ లక్ష్మి ఉన్నారు.

మోడల్‌స్కూల్ విద్యార్థినుల ప్రతిభ



ఆర్‌బీఐ అధికారుల నుంచి నగదు బహుమతి, సర్టిఫికెట్‌లు అందుకుంటున్న మోడల్ స్కూల్ విద్యార్థినులు

మెరకముడిదాం: ఇటీవల రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు జిల్లాస్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో గర్భాం మోడల్ స్కూల్ విద్యార్థినులు వందన, సరస్వతి తృతీయ స్థానంలో నిలిచారు. జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రూ.5 వేల నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్లను ఆర్‌బీఐ అధికారులు అందజేశారు. విద్యార్థినులను స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

వైద్యాధికారికి సన్మానం



వైద్యాధికారి భాగ్యరేఖను సత్కరిస్తున్న వైద్యులు, సిబ్బంది

జామి: స్థానిక పీహెచ్‌సీలో పనిచేసిన వైద్యాధికారి భాగ్యరేఖకు రెల్లివలస పీహెచ్‌సీకి బదిలీ అయింది. స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారులు వనజ, సామ్రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది ఆమెను బుధవారం సత్కరించి వీడ్కోలు పలికారు. కరోనా సమయంలో ఆమె అందించిన సేవలను సిబ్బంది కొనియాడారు.


సన్యాసినాయుడికి ఘననివాళి



సన్యాసినాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, తదితరులు

గజపతినగరం: గజపతినగరం మాజీ ఎమ్మెల్యే తాడ్డి సన్యాసినాయుడు ఇటీవల మృతి చెందారు. మరుపల్లి గ్రామం సమీపంలో బుధవారం ఆయన పెద్దకర్మ నిర్వహించారు. జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గజపతినగరం, ఎస్.కోట ఎమ్మెల్యేలు బొత్సఅప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు నారాయణమూర్తి రాజు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, మాజీ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు, గజపతినగరం మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, జెడ్పీటీసీ గార తవుడు తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనానికి ఎంపిక



రొంగలి మౌళిక

గుర్ల: స్థానిక ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రొంగలి మౌళిక నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్(జాతీయ ఉపకార వేతనం)కు ఎంపికై ందని ఆ పాఠశాల ఉపాధ్యాయుడు జి.శ్రీరామ్ బుధవారం తెలిపారు. ఉపకారవేతనాలకు నిర్వహించిన పరీక్షలో ఈ విద్యార్థిని మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిందని ఆయన చెప్పారు. విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

ఇది పేద ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం

- సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం
- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే బొత్సఅప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు



మహిళకు పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

గంట్యాడ: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, తమది పేద ప్రజలకు మేలు చేసే ప్రభుత్వమని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ డాక్టర్ పి.వి.వి.సూర్యనారాయణరాజు(సురేష్ బాబు) అన్నారు. మండలంలోని పెదవేమలి గ్రామంలో బుధవారం సాయంత్రం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు వారికి ఘనస్వాగతం పలికారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధి కారులు, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికీ కలిగిన లబ్ధిని వివరించారు. సమస్యలపై ప్రజలను ఆరా తీశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజల ముంగిటకు సంక్షేమ పథకాలు అందిస్తున్నది ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమేనని అన్నారు. పార్టీల సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నామని చెప్పారు. మంచంపై నుంచి లేవలేని రోగుల ఇళ్లకు 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం ద్వారా వైద్యులు వెళ్లి సేవలు అందిస్తున్నారని, ఈకార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందని చెప్పారు. తారు, గ్రావెల్, సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం, ఇంటింటికీ తాగునీటి కుళాయిల ఏర్పాటు తదితర పనులు చేపడుతున్నామని, మరో వైపు నాడు- నేడు పథకం ద్వారా పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ప్రజలకు గ్రామాల్లోనే అన్ని ప్రభుత్వసేవలను సచివాలయాల ద్వారా అందిస్తున్నామని, రిజిస్ట్రేషన్ల సేవలను కూడా అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. సీఎం జగన్ నిరంతరం ప్రజల కోసం ఆలోచిస్తారని తెలిపారు. ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్,ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, ఎంపీటీసీ పాటుపురెడ్డి భవాని, సర్పంచ్ వర్రి పాపునాయుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు నారాయణమూర్తిరాజు, లచ్చిరెడ్డి కృష్ణ, పి. నారాయణమూర్తి, కిలపర్తి అప్పలనాయుడు, కోడెల ముత్యాలనాయుడు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సాఫీగా ప్రయాణం..



గతంలో గోతులతో అధ్వానంగా ఉన్న రోడ్డు



పునరుద్ధరణ పనుల తర్వాత షికారుగంజి - పి.లింగాలవలస పి.లింగాలవలస రోడ్డు

దత్తిరాజేరు: మండలంలోని పి.లింగాలవలస గ్రామ తారురోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తికావడంతో ఆ గ్రామస్తుల అవస్థలు తీరాయి. జాతీయరహదారి–26 ను కలిపే షికారుగంజి బీటీ రోడ్డు నుంచి పి.లింగాలవలస వరకు ఉన్న రోడ్డు పూర్తిగా పాడవడంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడేవారు. నాలుగు కిలోమీటర్ల మేర ఉన్న ఈ రోడ్డులో అడుగుకో గొయ్యితో అధ్వానంగా ఉండేది. దశాబ్దకాలంగా గ్రామస్తులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నా.. ఎవరూ పట్టించుకోలేదు. గతంలో గృహసారథుల నియామకానికి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యను గ్రామస్తులు కలిసి సమస్యను వివరించి, రోడ్డు బాగు చేయించాలని కోరారు. రోడ్డు పునరుద్ధరణ పనులు చేపడతామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఇచ్చినమాట ప్రకారం ఏఎంసీ నిధులు రూ.70 లక్షలు మంజూరు చేయించారు. తాజాగా రోడ్డు పనులు పూర్తయ్యాయి. గతంలో ఈ రోడ్డున ప్రయాణం అంటే నరకాన్ని తలపించేదని, ఎమ్మెల్యే అప్పలనరసయ్య చొరవతో రోడ్డు వేయించడం ఆనందంగా ఉందని సర్పంచ్ కొత్తల మంగమ్మ,మాజీ సర్పంచ్ తాడు తెలిపారు. ప్రస్తుతం ఈ మార్గంలో ప్రయాణాలు సాఫీగా సాగుతున్నాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

'జగనన్న సురక్ష'పై అవగాహన



శృంగవరపుకోట: బొడ్డవర సదస్సులో మాట్లాడుతున్న ఎంపీపీ సోమేశ్వరరావు, తదితరులు



దత్తిరాజేరు: మరడాంలో మాట్లాడుతున్న మండల జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు



గుర్ల: నడుపూరు సచివాలయంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు



చీపురుపల్లిరూరల్: గరివిడి మండలం కొండదాడి సచివాలయంలో మాట్లాడుతున్న జేసీఎస్ కన్వీనర్ కుమార్

అర్హులందరికీ పథకాలు మంజూరు చేయడం, ప్రజలకు ప్రధానంగా అవసరమైన 11 రకాల ధ్రువపత్రాలను జారీ చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'జగనన్న సురక్ష'పై గ్రామవలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లకు అవగాహన సదస్సులు కొనసాగుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఎస్.కోట, వేపాడ, బొండపల్లి, దత్తిరాజేరు, గరివిడి, గుర్ల మండలాల్లోని పలు సచివాలయాలు, గ్రామాల్లో బుధవారంఅవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.

– శృంగవరపుకోట/ వేపాడ/ బొండపల్లి/దత్తిరాజేరు/ చీపురుపల్లిరూరల్/ గుర్ల

ప్రతి ఇంటా సంక్షేమ సంతోషం



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తదితరులు

శృంగవరపుకోట: నవరత్నాల సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా సంతోషం నెలకొందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట పట్టణంలో సచివాలయం–3 పరిధిలో బుధవా రం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలను వివరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన, మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని అమలు చేసి మాట తప్పని నేతగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. సంక్షేమ పథకాలు నిరాటంకంగా అమలు కావాలంటే మళ్లీ జగన్‌కు అధికారం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అర్హత ఉండి పథకాలు అందని వారు ఉంటే...వారిని గుర్తించి పథకాలు మంజూరు చేసేందుకు, ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువపత్రాలు ఇంటివద్దకే అందించేందుకు ప్రభుత్వం 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మోపాడ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ రహమ్న్, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, నాయకులు వాకాడ రాంబాబు, కె.చంద్రరావు, కె.వెంకటరావు, రంధి అనంత్, వాకాడ సతీష్, పి.రామకృష్ణ, డి.పార్వతి, మోపాడ కోటి, ఉల్లి శంకర్, ఆవాల కృష్ణ మజ్జి శేఖర్, గణేష్, ఈశ్వరరావు, పి.జగదీష్, కె.అప్పయ్య, కె..పాల్‌కుమార్, ఎం.బుజ్జి, నాగరాజు, రమేష్, ఎస్.నాగరాజు, వై.అప్పలసత్యం, అవతారం, పైడితల్లి పాల్గొన్నారు.

రూ.98 లక్షలతో మజ్జిపేటకు తారు రోడ్డు



తారురోడ్డు నిర్మాణానికి గ్రావెల్ రోడ్డును చదును చేయిస్తున్న ఉపసర్పంచ్ ఈశ్వరరావు

దత్తిరాజేరు: మండలంలోని మజ్జిపేట గ్రామానికి బీటీ రోడ్డు వేసేందుకు ఏపీ పీఆర్‌ఆర్‌పీ నిధులు రూ.98.60 లక్షలు మంజూరయ్యాయని ప్రాజెక్ట్ పనుల డీఈ అప్పలనాయుడు తెలిపారు. గొభ్యాం గ్రామం నుంచి మజ్జిపేట వరకు ఉన్న సుమారు 1.5 కిలోమీటర్ల గ్రావెల్ రోడ్డును బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయనున్నారు. తమ గ్రామానికి ఎప్పుడు బీటీ రోడ్డు నిర్మిస్తారా అని ఇన్నాళ్లు ఎదురు చూసిన గ్రామస్తులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తీపి కబురు అందింది. ఆ గ్రామ ఉప సర్పంచ్ ఈశ్వరరావు రోడ్డు పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. గ్రావెల్ రోడ్డును చదునుచేయించి, ఇరువైపులా ఉన్న తుప్పలు, డొంకలను తొలగించే పనులు చేపట్టారు. ఉపసర్పంచ్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య గతంలో శంకుస్థాపన చేశారని, ఇటీవల నిధులు మంజూరుకావడంతో పనులు ప్రారంభించనట్లు పేర్కొన్నారు. బీటీరోడ్డు పనులను 15 రోజుల్లో పూర్తి చేస్తామని డీఈ అప్పలనాయుడు తెలిపారు.

సీఎం జగన్‌ను కలిసిన నేతలు



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకటచినరామునాయుడు



సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు

అమ్మఒడి పథకాన్ని ప్రారంభించేందుకు పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఎస్.కోట నియోజకవర్గ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. చినమేరంగి పాలిటెక్నికల్ కళాశాల ప్రాంగణంలోని హెలీపాడ్ వద్ద సీఎంకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకటచినరామునాయుడు, లమకార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు ఉన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గజపతినగరం: గజపతినగరం రూరల్ ఫీడర్, చల్లపేట 11–కేవీ ఫీడర్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని విద్యుత్ శాఖ ఏఈ కృష్ణమూర్తి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మరుపల్లి, ఎం.గుమడాం, తమ్మా రాయుడుపేట, కె.ఎస్.ఆర్.పురం,పి.ఎస్.ఆర్.పురం, కాలంరాజుపేట, దోళపాలెం, పిడిశీల తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

ఆస్పత్రి భవన నిర్మాణాల పరిశీలన



భవన నిర్మాణాలను పరిశీలిస్తున్న డీసీహెచ్‌ఎస్ డాక్టర్ గౌరీశంకర్

గజపతినగరం: స్థానిక ఏరియా ఆస్పత్రిలో నూతన భవన నిర్మాణాలను జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్‌ఎస్) గౌరీశంకర్ బుధవారం తనిఖీలు చేశారు. ఆస్పత్రిని 100 పడకల స్థాయికి పెంచడంతో నూతన భవనాలు నిర్మిస్తున్నారు. భవన నిర్మాణలను పరిశీలించిన అనంతరం వైద్యాధికారులకు డీసీహెచ్‌ఎస్ పలు సూచనలు చేశారు. అనంతరం నూతనంగా ప్రారంభించిన ఫిజియోథెరపీ విభాగాన్ని, అల్ట్రాసౌండ్ పరికరాన్ని పరిశీలించారు.ఆస్పత్రికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ఆయన వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్, డాక్టర్ అరుణకుమారి తదితరులు ఉన్నారు.

త్వరితగతిన సమస్యలకు పరిష్కారం



మాట్లాడుతున్న ఎంపీపీ జ్ఞానదీపిక

గజపతినగరం: మండల అధికారులు అంతా తమ శాఖల పరిధిలో ఏ సమస్య తలెత్తినా త్వరితగతిన పరిష్కరించాలని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక ఆదేశించారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయం పాత భవనంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. గజపతినగరం, రంగుపురం, కెంగువ,పాతబగ్గాం,కొత్తశ్రీరంగరాజపురం తదితర గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పట్టి పీడిస్తున్నాయని సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకువచ్చారు. జేఎల్ఎంలు ఉండి కూడా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఇదేం పద్ధతి అని విద్యుత్ శాఖ ఏఈ కృష్ణమూర్తిని నిలదీశారు. మరుపల్లి, మదుపాడ, గజపతినగరం–2, దోళపాలెం,గంగచోళ్లపెంట, జిన్నాం,కెంగువ తదితర గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాలు, ఇతర ప్రభుత్వ భవనాలు, ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎంపీపీ ఆదేశించారు. జెడ్పీటీసీ గార తవుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, వైస్ ఎంపీపీలు శ్రీదేవి, దమయంతి, ఎంపీటీసీలు,సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఇంటర్ పాఠ్యపుస్తకాల పంపిణీ

శృంగవరపుకోట: ధర్మవరం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకెండియర్ విద్యార్థినులకు పాఠ్య పుస్తకాలను ఎంఈఓ పి.సత్యనారాయణ బుధవారం పంపిణీ చేశారు. పీఎంసీ చైర్మన్ తగరంపూడి రమణ, ఇన్‌చార్జ్ హెచ్ఎం ఆర్.వి.ఎస్.ఎన్.మూర్తి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మూగజీవాలను హింసించకూడదు

జామి: మూగజీవాలను హింసించకూడదని రాష్ట్ర జంతుసంక్షేమ బోర్డు మెంబర్ కర్రి రవీంద్రరెడ్డి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హేమంత్‌కుమార్ అధ్యక్షతన జంతుసంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించారు. పశువుల అక్రమ రవణా నిరోధించడానికి రెండు చెక్ పోస్టులు ఏర్పాటుచేయాలని, అలమండ సంతలో వసతి ,తాగునీరు, తొట్టెలు ఏర్పాటు చేయాలని కమిటీ నిర్ణయించింది. పశువులను రవాణా చేసేటప్పుడు వాహనాల్లో పరిమితికి మించి ఎక్కించకూడదని తెలిపారు. పలు అంశాలపై కమిటీ తీర్మానం చేసింది. జామి పశువైద్యాధికారి ఆర్.అప్పలనాయుడు, ఈఓపీఆర్డీ శ్రీదేవి,అలమండ,తాండ్రంగి పశువైద్యాధికారులు నరేష్,గీతారాణి పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

- జూనియర్ సివిల్ జడ్జి విజయ్‌చంద్ర



విద్యార్థినులతో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి విజయ్‌చంద్ర

కొత్తవలస: పాఠశాల దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, ప్రణాళికా బద్ధంగా చదివితే లక్ష్యాన్ని చేరుకోవచ్చని కొత్తవలస జూనియర్ సివిల్ జడ్జి ఎస్.విజయ్‌చంద్ర అన్నారు. మండలంలోని అడ్డూరువానిపాలెం గ్రామ సమీపంలోని కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ని బుధవారం ఆయన సందర్శించారు. పాఠశాలలో సదుపాయాలు, భోజనాలను రుచి చూశారు. విద్యార్థినులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం, అల్పాహారం అందిస్తున్నారా లేదా, జగనన్న విద్యా కానుక అందిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మూడు జతలకు అని ఇచ్చిన యూనిఫాం మెటీరియల్ కుట్టిస్తే రెండు జతలే అవుతున్నాయని విద్యార్థినులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయాలని ప్రిన్సిపాల్ విజయలక్ష్మిని జడ్జి ఆదేశించారు. ఆయన వెంట న్యాయవాదులు వి.గిరిబాబు, బి.శ్రీనివాసరావు, నందిపల్లి శ్రీరామ్మూర్తి తదితరులు ఉన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్'తో మెరుగైన వైద్య సేవలు



వైద్య సేవలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ భాస్కరరావు

బొండపల్లి: 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజలకు ఇళ్ల వద్దనే మెరుగైన వైద్య సేవలు అందిస్తోందని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి(డీఎంహెచ్‌ఓ) ఎస్.భాస్కరరావు తెలిపారు. మండలంలోని వేంద్రాం గ్రామంలో బొండపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు బుధవారం నిర్వహించిన'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ముందుగా సచివాలయంలో నిర్వహించిన వైద్యశిబిరాన్ని సందర్శించి ఓపీ (అవుట్ పేషెంట్) వివరాలు, మందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో రోగులకు వైద్యసేవలను మరింత చేరువ చేసేందుకు, మంచం మీదనుంచి కదలలేని వారికి ఇంటి వద్దనే వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. సుగర్, బీపీ తదితర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రతి నెలా గ్రామాల్లోనే పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే గర్భిణులు, బాలింతలు కూడా ప్రతి నెలా ఈ సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. సర్పంచ్ కర్రోతు శ్రీనివాసరావు, వైద్యాధికారి ఎల్.సత్యనారాయణ, హెల్త్ సూపర్‌వైజర్లు సీసీ నాయుడు, వర్మ, సిబ్బంది హారిక, బి.విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



కమిటీల నియామక సమావేశం నిర్వహిస్తున్న మండల నాయకులు

చీపురుపల్లి: వైఎస్సార్‌సీపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కమిటీలు కృషి చేయాలని ఆ పార్టీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు సూచించారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడు తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మండలంలో పార్టీ ఎస్సీ సెల్, మైనారిటీ సెల్ కమిటీల నియామకం చేపడుతున్నట్లు చెప్పారు. మండల వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కోరుకొండ దాలయ్య, ఉపాధ్యక్షులుగా దీనుపల్లి చిన్నరాములు, సిమ్మాల అప్పన్న, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా మహమ్మద్ ముజీకీర్, ఉపాధ్యక్షులుగా షేక్ మదీన, షేక్ మౌలితో బాటు ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులను ప్రతిపాదించామన్నారు. జాబితాను జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావుకు పంపించి ఆయన ఆమోదం తెలిపిన తర్వాత కమిటీల నియామకం పూర్తవుతుందని తెలిపారు.

తుంపర సేద్య పరికరాల పరిశీలన

- మెరకముడిదాంలో పర్యటించిన మైక్రోఇరిగేషన్ ప్రాజెక్ట్ సంచాలకుడు



ఉత్తరావల్లిలో రైతులకు అందజేసిన తుంపర, బిందు సేద్యం పైపులను పరిశీలిస్తున్న పథక సంచాలకుడు లక్ష్మీనారాయణ

మెరకముడిదాం: జిల్లావ్యాప్తంగా 2023–24 సంవత్సరానికి గాను రూ.687.17 లక్షల విలువైన సాగునీటి పరికరాల సరఫరా లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా మైక్రోఇరిగేషన్ ప్రాజెక్ట్ పథక సంచాలకుడు పీ ఎన్‌వీ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ మేరకు మెరకముడిదాం మండలంలోని ఉత్తరావల్లి గ్రామంలో 15 మంది రైతులకు రూ.1 లక్ష 93 వేలు రాయితీ పోగా రూ.3 లక్షల 98 వేల విలువైన సూక్ష్మ తుంపర నీటి సేద్య పరికరాలను రైతులకు గతంలో అందజేశారు. వాటి వినియోగాన్ని ఆయన బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మెరకముడిదాం మండలానికి సంబంధించి 46 మంది రైతులకు 125 ఎకరాల్లో రూ.28.63 లక్షల ఖర్చుతో తుంపరసేద్య పరికరాలను రాయితీపై సరఫరా చేయాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. 5 ఎకరాల లోపు ఉన్న రైతులకు 90 శాతం రాయితీపై బిందు సేద్యం పరికరాలను అందించనున్నామని తెలిపారు. 5 ఎకరాలు పైబడి ఉన్న రైతులకు 55 శాతం రాయితీపై పరికరాలను సరఫరాచేయనున్నామన్నారు. రైతులు తమ పరిధిలోని రైతుభరోసా కేంద్రాలలో పేర్లు నమోదు చేయించాకోవాలని సూచించారు.